19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 22 ఆగస్టు 2025 పేజీలు : 8

## "బాల భరోసా" సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 21 :** బాల భరోసా కార్యక్ర మంలో భాగంగా జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, తద్వారా ప్రత్యేక అవసరా లున్న వారిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభి వృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల భరోసా కార్యక్రమంపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలోని ఐదు సంవత్సరాల లోపు గల సుమారు 42 వేల మం ది పిల్లల సర్వేను అంగన్వాడీ టీచర్లు, ఆర్.బి.ఎస్.కే సిబ్బంది చేపట్టారని తెలిపారు. 42 అంశాలతో కూడిన ప్రశ్నావళిని పూర్తి చేశారని, అయితే ఈ సర్వేను మరొకసారి సరి చూడాలని తెలిపారు. సర్వే -2లో

### గణేష్ నవరాత్రులను శాంతియుతంగా,

## భద్రతతో నిర్వహించాలి

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 21 :** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ తరపున ఆయన పలు మార్గదర్శకాలను జారీ చేశారు.

**తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలి**

గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. గణేష్ ప్రతిమ ఎత్తు, మండపం ఏర్పాటు చేసే స్థలం, నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం వంటి వివరాలను తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్ (https://policeportal.tspolice.gov.in/index.htm) లో నమోదు చేయాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు అనుమతులు జారీ చేస్తారు. అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, మరియు పోలీస్ సూచనలను మండపం వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి.

**నిర్వహణ మరియు భద్రతా చర్యలు**

మండపాలకు విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలి. ప్రమాదాలు జరగకుండా నాణ్యత గల వైర్లు వాడాలి. అగ్ని ప్రమాదాలు నివారించడానికి నీటి బకెట్లు, ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలి. శబ్ద కాలుష్యం నివారించడానికి కేవలం రెండు స్పీకర్లు మాత్రమే -2లో

### గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేలా

## భద్రత ఏర్పాట్లు పూర్తి చేయాలి

- సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా
- వాస్తవాలను తెలుసుకోకుండా పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
- ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 21 :** గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు పూర్తి చేయాలని, సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా పెట్టామని, వాస్తవాలను తెలుసుకోకుండా పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఈ నెల 27వ తేదీన ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు, సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డిఎస్పీలు, సిఐలతో గురువారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యా లయంలో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ రాష్ట్రంలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ ఉత్సవాలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఎస్.ఐ లు, ఇన్‌స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వ వద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు. సీసీటీవీలపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండపాల్లో, శోభాయాత్రలో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక -2లో

### ప్రతిభావంతులను

## ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యత

-స్విమ్మర్లను అభినందించిన మంత్రి అడ్లూరి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 21 :** ప్రతిభావంతులను ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులకు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన స్విమ్మర్లు క్వీని విక్టోరియా గంధం, స్టిఫెన్ కుమార్ గంధంలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం అభినందించారు. సచివాలయంలో తనను కలిసిన స్విమ్మర్లకు మంత్రి అడ్లూరి అభినందనలు తెలియజేశారు. తల్లి కొడుకులైన ఈ ఇద్దరూ తమ ప్రతిభతో అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు. ఆసియా గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడం, ఇంగ్లీష్ చానల్‌ను ఈదిన తొలి తెలుగు మహిళగా క్వీని విక్టోరియా చరిత్ర సృష్టించారు. రామసేతును విజయవంతంగా ఈదడం వంటి అరుదైన విజయాలను సొంతం చేసుకున్నారు. తల్లి, తనయులు తమ స్విమ్మింగ్ ప్రతిభతో దేశానికి పేరు తెచ్చారు. త్వరలో వీరు అమెరికాలోని కాథలినా చానెల్ ను ఈదేందుకు సిద్ధమవుతున్నారు. ఈ



యాత్ర కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. త్వరలో ముఖ్యమంత్రికి నివేదించి తగిన ఆర్థిక సాయం, ప్రోత్సాహం అందజేస్తామని చెబుతూ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్న వీరిని అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి ఇచ్చారు. తమను గౌరవించి ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి క్వీని విక్టోరియా గంధం, స్టిఫెన్ కుమార్ గంధం కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ప్రచారంతో ప్రపంచ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి గొప్ప పేరు సాధించి పెడతామని స్విమ్మర్లు ధీమా వ్యక్తం చేశారు.

### సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో

## మరింత అభివృద్ధి చేస్తా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 21 :** సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల నియోజకవర్గాన్ని మరింతా అభివృద్ధి చేస్తానని, అభివృద్ధికి అందరు సహకరించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రం, ప్రైమరీ స్కూల్ ను ప్రారంభించి, రూ. 9లక్షలతో ఏర్పాటు చేయనున్న వీధి దీపాలకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని 10వ వార్డులో రూ.25లక్షలతో, 12వ వార్డులో రూ.25లక్షలతో, 13వ వార్డులో రూ.20 లక్షలతో నిర్మించనున్న సిసిరోడ్ల పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు. చేస్తామని, పారదర్శకంగానే డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేశామన్నారు. సీఎం రేవంత్రెడ్డితో కలసి పనిచేస్తూ జగిత్యాల అభివృద్ధికి మరింతా కృషి చేస్తానన్నారు. డబుల్ బెడ్రూం కాలనీలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని, రాజకీయాలు ఎన్నికల వరకేనని, అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, అందరు అభివృద్ధికి సహకరించాల న్నారు. వివిధ దశల్లో నిలిచిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా



నిధుల మంజూరుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. జగిత్యాలకు రూ.203 కోట్లతో ఆస్పత్రి మంజూరు అయ్యిందని, డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద డంపింగ్ యార్డుకు ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అదనపు కలెక్టర్ బిఎస్. లత, డిఎంహెచ్వో ప్రమోద్, జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్, కమిషనర్ స్పందన, డిఈవో రాములు నాయక్, హౌసింగ్ పిడి ప్రసాద్, తహసీల్దార్ రామ్మోహన్, డిప్యూటి డిఎంహెచ్ వో శ్రీనివాస్, డి ఈ ఆనంద్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పనుల జాతర

## కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-ఇబ్రహింపట్నం ఎంపీడీవో మహమద్ సలీం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం  మండలంలోని అన్ని గ్రామాలలో జరిగే పనుల జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం సుచించారు. గురువారం మండలకేంద్రం లోని మండల పరిషత్ కార్యలయం లో  పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా మంజూరు కాపాడినటువంటి పనులను ప్రారంభించే విధంగా మరియు గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసుకోని ఇప్పటికే వందరోజులు పనిచేసిన,ప్లాటెషన్ చేసిన  అర్హులైన వారిని సన్మానించే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈపిఆర్ అభినవ్, ఏపీఓ కొమురయ్య, టి ఏ లు గంగాధర్, వినోద్ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కనికరం లేని కారుణ్య ఉద్యోగి

**-తల్లిని ఇంటిలో నుంచి గెంటివేత**

**చురకలు విలేకరి,జగిత్యాల,ఆగస్టు 21 :** జగిత్యాలకు చెందిన నీరవేణి అనసూయ అనే వృద్ధురాలిని కారుణ్య నియామక పథకం కింద ఉద్యోగం పొంది మంచిర్యాల జిల్లా లో పని చేస్తున్న కొడుకు బుధవారం తమ స్వంత ఇంటిలో నుంచి గెంటివేయడంతో జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది. తమ కోడలు ప్రోద్భలంతో తనను ఇంటి లో నుంచి గెంటివేశారని రోదిస్తూ ఆ తల్లి చెప్పింది. వెంటనే ఆ వృద్ధ తల్లికి తన ఇంట్లో ఆ రాత్రి ఆశ్రయమిచ్చిభోజన వసతి సౌకర్యాలు హరి ఆశోక్ కుమార్ కల్పించారు. గురువారం ఉదయమే ఆ కొడుకుల వద్దకు తమ సంఘ ప్రతినిధులతో వెళ్లిన జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆ కొడుకు,కోడలుకు కారుణ్య నియామక ,వృద్ధుల సంరక్షణ చట్టాలపై కౌన్సెలింగ్ ఇచ్చారు.నిరాదరిస్తే జిల్లా కలెక్టర్ సస్పెండ్,లేదా ఉద్యోగం నుంచి తొలగించే అవకాశం ఉందన్నారు. ఈ కౌన్సెలింగ్ తో వారు స్పందించి తిరిగి తమ తల్లికి క్షమాపణలు చెప్పి తమ ఇంటిలోకి ఆహ్వానించారు. మళ్లీ వారి పోషణ,బాగోగులు చూసుకుంటామని సమ్మతి పత్రం రాసిచ్చారు.ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రతినిధులు క గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాష్, పి.సి.హన్మంత రెడ్డి,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితిని

## ప్రశాంతంగా జరుపుకోవాలి

**-మెట్‌పల్లి డిఎస్పి రాములు**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 21 :** వినాయక నవరాత్రుల ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మెట్ పల్లి డిఎస్పి ఏ.రాములు సూచించారు. గురువారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మేరకు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా మంట పాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గణేష్ నిమజ్జనం రోజున టపా సులు పేల్చరాదని కోరారు. గణేష్ మంటపాల నిర్వాహకులు అనుమతి తీసుకో వాలని కోరారు.వినాయక నిమజ్జనాన్ని ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రసాదం గా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి సీఐ మెట్‌పల్లి ఎంఆర్ఓ నీత, మున్సిపల్ కమిషనర్ మోహన్,సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ట్రాన్స్కో అధికారులు,సిబ్బంది,వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేలా

# భద్రత ఏర్పాట్లు పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి....** మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యా త్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ శోభయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వ హించడానికి పటిష్టమైన పోలీసులతో బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవస రమైన స్విమర్స్, నిమజ్జనానికి వినియో గించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరా ల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వ యంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సామాజిక మా ధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై, వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్టును నిశితంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులను వాట్సాప్ మరియు ఫేస్బుక్ ల ద్వారా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో పాటు బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టుల పై ఎలాంటి అనుమానాలైనా సందేహాలైన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని ప్రజా భద్రత ,లా  అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతియుత జీవనం గడిపేల చూడడం జగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. డి ఎస్పీలు రఘు చందర్, రాములు ,ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సిఐలు అనిల్ కుమార్,సుధాకర్ ,కరుణాకర్ , పాల్గొన్నారు.

# "బాల భరోసా" సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి...**సరిగ్గా చేయకపోతే ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించలేక పోతామని, తద్వారా వారికి ప్రభుత్వం అందించే వివిధ సేవలకు దూరమవుతారని అన్నారు. ప్రభుత్వం నుంచి బాల భరోసా కార్యక్రమానికి సంబంధించి పూర్తి మార్గదర్శ కాలు వచ్చాక ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని తెలిపారు.ఆర్ బి ఎస్ కే సిబ్బంది టీం వారీగా సర్వేను పునః పరిశీలించాలని అన్నారు. భవితా కేంద్రాల్లోని ఐఆర్పిలు సైతం ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల వివరాలు సేకరించాలని అన్నారు. అతిగా బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఎన్ ఆర్ సి సెంటర్ కి రిఫర్ చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత, పిఓ సనా, సిడిపిఓలు సబిత, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## టిఎస్ జేయూతోనే

# సమస్యల పరిష్కారం

**జర్నలిస్టుల పక్షాన పోరాటం**

**జర్నలిస్టులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి**

**జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్ రవీందర్**




**జయశంకర్ భూపాలపల్లి చురకలు:** జర్నలిస్టుల పక్షాన నిలిచి సమస్యలు పరిష్కరించేది తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ( ఎన్ యు జె ఐ) అని జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీంద ర్‌లు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జర్నలిస్ట్ ల పక్షాన టి ఎస్ జే యూ పోరడుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో యాభై శాతం ఫీజు రాయితీ కల్పించిన ఘనత తమదే అన్నారు. జర్నలిస్ట్ ల భద్రత దృష్ట్యా ఏ యూనియన్ చేయని విధంగా టి ఎస్.జే.యూ రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురు షోత్తం, ప్రధానం కార్యదర్శి తోకల అనిల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ ల సూచనతో యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి జర్నలిస్ట్ కు రూ.5 లక్షల ప్రమా భీమా కల్పించిన ఏకైక యూనియన్ మాదే అన్నారు. అంతే కాకుండా టి ఎస్ జెయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం పదార్థాల నియంత్రణపై విస్తృత కార్యక్రమం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా ఇటీవల కొన్ని యూనియన్లు మా యూనియన్ సభ్యులను మభ్యపెడుతూ తమ యూనియన్లలో చేర్చుకుంటు న్నట్లు తెలుస్తుం దన్నారు. ఆ యూనియన్ నేతలు ఇప్పటివ రకు జర్నలిస్టులకు ఏం చేశారో చెప్పాకే జర్నలిస్ట్‌లు నిర్ణయం తీసుకోవాలని కోరుతు న్నామన్నారు. తమ యూనియన్ ఎప్పుడు జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారానికి పోరాడు తుందని జర్నలిస్టులు మిత్రులకు గమనించా లని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్, సంయుక్త కార్యదర్శి కడపక రవి, బోళ్లపల్లి జగన్ గౌడ్, మారపల్లి చంద్రమౌలి, దేవేందర్ తదితరులు పాల్గోన్నారు.

## గణేష్ నవరాత్రులను శాంతియుతంగా, భద్రతతో నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి....** వాడాలి. వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బంది కలగ కుండా పరిమిత శబ్దంతో పాటలు పెట్టా లి.మండపం వద్ద 24 గంటలు ఒక వా లంటీర్ తప్పనిసరిగా ఉండాలి. కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి.నిమజ్జనం సమయంలో ప్రతి మండపం నుంచి కనీసం ఐదుగురు బాధ్యత గల సభ్యులు ఉండాలి.

**నిషేధిత కార్యకలాపాలు** మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకర నృత్యాలు చేయడం పూర్తిగా నిషేధం.మత సామరస్యాన్ని దెబ్బతీసేలా ప్రసంగాలు లేదా పాటలు ప్రదర్శించకూడదు. పోలీస్ తనిఖీల కోసం మండపం వద్ద ఒక పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచాలి.

**అనుమానాస్పద అంశాలపై అప్రమత్తత** అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.గణేష్ నవరాత్రులు శాంతియుతంగా, సురక్షితంగా జరగడానికి అన్ని మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కమిషనర్ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

# వినాయక ప్రతిమల తరలింపులో జాగ్రత్తలు పాటించాలి

**-మెట్‌పల్లి డివిజనల్ విద్యుత్ శాఖ ఇంజనీర్ మధుసూదన్**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఆగస్ట్ 21 :** వినాయక చవితి సందర్భంగా విగ్రహాల తయారీ కేంద్రాల నుండి మండపాలకు, వినాయక ప్రతిమల తరలింపులో జాగ్రత్తలు పాటించాలని మెట్ పల్లి డివిజనల్ విద్యుత్ శాఖ ఇంజనీర్ మధుసూదన్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి పటణంలోని విద్యుత్ శాఖ కార్యలయంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్, కామారెడ్డి వంటి కొన్ని ప్రాంతాల్లో ఇటీవల చోటుచేసుకున్న విద్యుత్ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.ఇప్పటికే విద్యుత్ శాఖ పలు ప్రాంతాల్లో తక్కువ ఎత్తులో ఉన్న తీగల సమస్యను పరిష్కరించినప్పటికీ, ఇంకా ఇలాంటి సమస్యలు ఏవైనా మిగిలి ఉంటే, తక్షణమే సంబంధిత అధికారులకు లేదా 1912 లేదా 8712486131కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఎత్తులో ఉన్న ఇంటర్నెట్, కేబుల్ తీగలు కూడా విగ్రహాల రవాణాకు అడ్డంకిగా మారుతున్న నేపథ్యంలో సంబంధిత ఇంటర్నెట్/కేబుల్ ఆపరేటర్ వారు తమ తరఫున తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.అదే సమయంలో విద్యుత్ స్తంభాలపై వాడుకలోలేని కేబుల్ తీగలను కూడా తక్షణమే తొలగించాలని,ఈ సూచనలను పరిగణనలోకి తీసుకోకపోతే, ప్రజల భద్రత దృష్ట్యా విద్యుత్ శాఖ స్వయంగా వాటిని తొలగించాల్సి ఉంటుంది.డివిజన్ పరిధిలోని కోరుట్ల, మెట్ పల్లి డివిజన్, మండలాల వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండి వినాయక విగ్రహాలు తరలింపు పట్ల అప్రమత్తంగా ఉండాలని డిఈ సుచించారు.


# అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 21 :** ప్రజలకు అత్యవసర పనులపై అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం తన నివాసంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే డా.సంజయ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి సీఎం రేవంత్ రెడ్డి రూ.50 కోట్లు, జగిత్యాలలో వీలినమైన ప్రాంతాలకు రూ.20 కోట్ల నిధులు కేటాయించారని, ఈ నిధులతో చేపట్టే పనుల ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. జగిత్యాల పట్టణంలో ముఖ్యమైన డ్రైనేజీలు గంజ్ నాలా,ధర్మపురి రోడ్డులో అన్నపూర్ణ చౌరస్తా నుండి సుమంగళి గార్డెన్ వరకు, చింతకుంట డ్రైనేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి పార్కులో స్థలాన్ని బట్టి ఓపెన్ జిమ్ము, వాలీబాల్, బాస్కెట్ బాల్, టెన్నికాయిట్ కోర్టు ఏర్పాటు చేయాలని,చాలా ఏళ్లు ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రాధన్యత ఇవ్వాలన్నారు. ప్రజలకు అత్యవసరమైన పనుల ఎంపికపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వం నుండి మంజూరైన నిధులు ప్రతి పైసా సక్రమంగా వినియోగించాలని సూచించారు.ఈ సమావేశంలో కమిషనర్ స్పందన, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, డిఈలు వరుణ్, ఆనంద్, ఏఈలు శరణ్ తేజ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీర్పూరు ఉగ్ర నారసింహుని వరద పాశ మహోత్సవం



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

"స్వర్ణాసన పీఠాయ దండకారణ్యవాసినే, శ్రీమద్బీర్పురీశాయ శ్రీనృసింహాయ మంగళం:" రాష్ట్రంలోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ధర్మపురి సమీపస్థ, భీర్పూర్ మండల కేంద్ర సమీప లక్ష్మీనరసింహ స్వామి వెలసిన పెద్ద గుట్ట వద్ద వరద పాశ మహోత్సవం గురువారం ఘనంగా వైభవంగా జరిగింది.ఏడాది కోమారు మాత్రమే పెద్ద గుట్ట పైన జరిగే స్వామివారి ఉత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అధి కారులు వలసిన ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమైనారు.భీర్పూర్ గ్రామ శివార్లలో పెద్దగుట్ట, చిన్న గుట్టలపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి భక్తుల పాలిటి కరుణా కటాక్ష మూర్తిగా, దుష్ట శిక్షకుడుగా, శిష్ట రక్షకుడుగా పేరెన్నిక గన్నారు. పూర్వం అవుసుల ధర్మయ్య అనే అధ్యాపకుడు, తన కుమారు నితో విభేదించి, స్వామిని ఆశ్రయించాడని, ఆచార వ్యవహారాలు, సాంప్రదా యాలను తులనాడే తన కుమారున్ని కడతేర్చి పరువు కాపాడితే, కస్తూరి తిలకాన్ని స్వామికి దిద్దగలనని ధర్మయ్య మొక్కు కోగా, అదేవిధంగా జరగడంతో, వెంటనే మొక్కు తీర్చుకున్నాడనే కథ ఈ ప్రాంతంలో మిగుల ప్రచా రంలో ఉంది. నేరేళ్ళ గ్రామానికి చెందిన ఒక గొల్ల బాలుడు, మేకలను మేపుతూ, ఒక రోజున చిన్నగుట్టపైకి వెళ్ళగా, బాలుని రూపంలో వచ్చిన స్వామి తన దాహం తీర్చుమని ఆబాలుని కోరారు. మేకలన్నింటిని గుహలోనికి తోలుకెళ్ళి, వాటి పాలతో గొల్ల బాలుడు స్వామి దాహాన్ని తీర్చాడు. అలాగే గుట్ట దిగుతూ వెనుతిరిగి చూడగా తనమంద అనూహ్యంగా పెరగడాన్ని గాంచి, ఆశ్చర్య చకి తుడై, దానిని భగవత్కృపగా భావించి, నేరేళ్ళ సంస్థానా ధీశునికి జరిగిన విషయం చెప్పా డట. అంతకు ముందు రోజు స్వామి తనకు కలలో కనిపించి, ఆలయ నిర్మాణానికి సహకరించ మనడాన్ని గుర్తెరిగి, ఆయన వెంటనే నమ్మనా చార్యులకు కబురు పంపాడు.ఆయన సహకారంతో, నమ్మనా చార్యులు అప్పటికే వెలసిన స్వామిని కనుగొని, భక్తి శ్రద్ధలతో పూజించి, ఆలయ నిర్మాణం పూర్తిగావించడం జరిగింది. అప్పటినుండి ప్రతి ఏటా స్వామి వారి బ్రహ్మోత్స వాలను నిర్వహిస్తు న్నట్లు చెపుతారు. దేవాలయ ఉత్సవ నిర్వహణకై ఖుతుబ్ షాహీల కాలంలో మాన్యాలు ఇవ్వబడినాయని, అయితే ఢిల్లీ సుల్తానులు, ఖుతుబ్ షాహీలపై దండెత్తి గోల్కొండను కైవసం చేసుకున్నాక, అట్టి మాన్యా లను రద్దు పరచినట్లు చెపుతారు. 1881లో నిజాం ప్రభువులు స్వామివారల పేరున ఉన్న మాన్యాలను ఆలయ ధర్మకర్తలు, ప్రధానా చార్యుడైన వొద్దిపర్తి రామానుజాచార్యుల నుండి తిరిగి తీసుకున్నారని చారిత్రికాధారాలున్నట్లు చెపుతారు. ఆ తర్వాత అర్చకులు తుంగూరు, భీర్పూరు, నర్సింహు లపల్లె తదితర గ్రామాల్లో భిక్షాటనచేసి ఉత్సవాలను నిర్వహించారు. అదే విధంగా అర్షకోట పరగణా క్రింద గల గ్రామాల ప్రజలు స్వామివారి ఉత్సవాల నిర్వహణకు కానుకలను సమర్పించడం అనవాయితీగా మారింది.అలాగే సదరు గుట్టకు ఆనుకుని ఉన్న పెద్ద గుట్ట పైన కూడా లక్ష్మీ నరసింహ స్వామి వెలసి ఉండగా సంవత్స రానికి ఒకే మారు ఆ గుట్టపైకి వెళ్ళి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం శతాబ్దాల ఆచరణ.బీర్పూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఇఓ, పూజారులు వద్దిపర్తి పెద్ద సంతోషాచార్యులు, మధు ఆచార్యులు, చిన్న సంతోష్ ఆచార్యుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ఒకేరోజు ఒకే సారి జరిగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. గురువారం వేలాది మందికి శ్రమకోర్చి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## ముందస్తు వినాయక చవితి సంబరాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 21 :** జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తిలో ఎన్ఎస్ఎస్, ఎకోక్లబ్ ఆధ్వర్యంలో ముందస్తు వినాయక చవితి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణహితమైన మట్టి వినాయకులను, పసుపు వినాయకులను, పత్రాలతో వినాయకులను, కూరగాయలతో వినాయకులను అందంగా తీర్చిదిద్దారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యానికి కారణమయ్యే పిఓపి వినాయకులను కాకుండా, పర్యావరణహితమైన మట్టి వినాయకులను తయారు చేయడం అభినందనీయమని, ఆదిశగా విద్యార్థులను ప్రోత్సహించిన కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సంగీత, శ్రీలత, సుజాతలను అభినందించారు .వినాయక చవితి రోజు వాడే వివిధ రకాల పత్రుల యొక్క విశిష్టతలను వివరించారు. వినాయకుల తయారీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమోద్ కుమార్ ,చంద్రయ్య, వాసవి, రహీం, నీరజ, సునీత , జోష్నా, జమున, వీణ, సత్యం ,మల్లికార్జున్, నరేష్, రామచంద్రం, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,ఆగస్టు 21 :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా వాతావరణంలో జరుపుకోవాలని జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డిఎస్పీ రఘు చందర్ సూచనల మేరకు నేడు ఉదయం 11 గంటలకు పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో నిర్వహించే సమావేశంలో గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా హాజరుకావాలని సీఐ కోరారు.

## గ్రామాల్లో ఉపాధి పనుల జాతర



**చురకలు విలేఖరి,వెల్గటూర్,ఆగస్ట్ 21 :** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పనుల జాతర 2025కార్యక్రమం పైవెల్గటూర్ఎంపీపీకార్యాలయం లోఉమ్మడి వెల్గటూర్,ఎండపల్లి మండలాల పంచాయతీ కార్య దర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరంలో మంజూరైన పనులలో రేపు అన్ని గ్రామాల లో పనుల జాతరనిర్వహించా లని కోరారు.మండలంలో సుమారు 210 పనులకుగాను పనులప్రారంభోత్సవాలు,భూమి పూజ చేయాలని ఎంపీడీఓ,డి కృపాకర్ తెలిపారు.ఈ పనుల జాతరలో అంగన్వాడి భవనాలు ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా కింద పశువుల కొట్టాలు, కోళ్ల షెడ్లు,గొర్ల షెడ్లు, పండ్ల తోటలు వానపాముల ఎరువుల తయారీ, డ్రైనేజ్ చివరన ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్,వంటి పనులు నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రామసభ నిర్వహిం చుకొని వ్యక్తిగత మంజూరు పత్రాలు అందజేయాలనీ అలాగే బాగా పనిచేసిన పారిశుద్ధ కార్మికులకు ,దివ్యాంగులకు, హరిత సంరక్షకులను సన్మానిం చాలని తెలిపారు.ఈకార్యక్రమం లో పి ఆర్ ఏ ఈ రాజు,ఆర్ డబ్ల్యూ,ఎస్ ఏఈసాయికుమార్ హౌసింగ్ ఏఈ గౌతమి,ఏ పి ఓ అనిల్, ఈసీ ,కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటికి కడప నిర్మాణానికి నాయకులకు ఆహ్వానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 21 :** తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన గృహోమైన ఇందిరమ్మ ఇంటికి కడప పెట్టుకుంటున్నాం రండి అని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకుల తో పాటు వారు వారి బంధువులను ఆడ బిడ్డలను ఆహ్వానించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన లింగాల శ్యామల చంద్రయ్య, బుర్క రమ్య సత్యనారాయణ శ్రావణ బుధవారం నూతన గృహానికి మంచి దినం కావడంతో ఇందిరమ్మ ఇంటికి కడప పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారి ఆహ్వాన మేరకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసీ వైస్ చైర్మన్ గుండా డి రామిరెడ్డి,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, ఏఎం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, గుర్రపు రాములు ,బండారి బాల్రెడ్డి, గంట ఆంజనేయులు గౌడ్ ఉమాంబాయి, గడ్డం జితేందర్, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మెండే శ్రీనివాస్ యాదవ్, బుర్కా సత్యనారాయణ, సోషల్ మీడియా ప్రతినిధి బిపేట రాజ్కుమార్, లింగాల దాసు, ఈసరి మల్లేశం, మంగురపు ఎల్లం, లింగాల ఆనందం, కోప్పల్లి ప్రభాకర్, గాదం రామదాసు, జోగుల సతీష్, గుండం యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు లింగాల శ్యామల చంద్రయ్య బుర్క రమ్య సత్యనారాయణ లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విఫ్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌కు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డికి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్యలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను దసరా లోపు నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశానికి తమను ఆహ్వానించి సన్న బియ్యంతో భోజనం పెట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుల ను కోరారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధి దారులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు బంధువులకు ఆడబిడ్డలకు సీట్లు పంచి పెట్టారు.

# గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి

**-కలత చెందిన ఉపాద్యాయ వర్గాలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 21 :** ఎల్లారెడ్డి పేటలో నివాసం ఉంటున్న గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుండె పోటుకు గురై ఆసుపత్రిలో మృతి చెందాడు. గంభీరావుపేట కు చెందిన వి.శ్రీనివాస్ కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలంలోని లచ్చాపేట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు. అతని భార్య పద్మ బోయినపల్లి లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విధులు నిర్వహిస్తుంది. భార్యాభర్తల ఇరువురు ఎల్లారెడ్డిపేట లో నివసిస్తూ విధులకు వెళ్తుంటారు. వారికి ఒక కూతురు ఉందని ఆమె ఫిజియో థెరఫిస్ట్ గా హైద్రాబాద్ లో పనిచేస్తున్నట్లు తెలిసింది. ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కు గురువారం ఉదయం ఛాతీలో నొప్పి రావడంతో ఎల్లారెడ్డిపేట లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిస్చ పొంది మెరుగైన వైద్యం కొరకు కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరాడు. అక్కడ వైద్య చికిత్స పొందుతూ మరణించినట్లు ఎల్లారెడ్డి పేటలోని బంధువులకు సమాచారం అందింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గుండె పోటుతో మరణించినట్లు తెలియడంతో ఉపాధ్య వర్గాలు ,బంధు మిత్రులు దిగ్భ్రాంతికి గురయ్యారు. శ్రీనివాస్ స్వంత గ్రామం గంభీరావుపేటలో విషాదం నెలకొంది. మృతి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య కు స్వయానా తొడల్లుడు కావడంతో బి ఆర్ ఎస్ వర్గాలు విచారం వ్యక్తం చేశారు.

# ఉద్యమకారులకు న్యాయం చేయాలి

**-కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పోస్ట్ కార్డుల ద్వారా విన్నపం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగష్టు 21 :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్ద కాలం దాటిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఊసే లేకుండా పరిపాలన కొనసాగించిందని వారు గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారుల డిమాండ్లన్నీ నెరవేరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర ఎంతో కీలకమైందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద ఎన్ని సార్లు గోడు వెళ్ళబోసుకున్న పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి గురువారం పోస్టు కార్డుల ద్వారా వివరించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి గోగుల రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకాల ఫారం నాయకులు గుర్రం దేవేందర్, దేవర్ల విజయకుమార్, ఎండి సర్వర్, కోసినేని రమేష్, కాజీపేట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగష్టు 21 :** యువత చెడు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని షీ టీం ఇన్చార్జ్ స్నేహలత అన్నారు. గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, గోదావరిఖని, మార్కండేయ కాలనీ లోని సిద్దార్థ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,గుడ్‌టచ్,బ్యాడ్ టచ్,ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయట పడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు,హెడ్ మాస్టర్ విజయానంద్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో వాహనాల తనిఖీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 21 :** రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పెట మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేసి ఆటో రిక్షా వాహనదారులు కచ్చితంగా ఫిట్నెస్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ పర్మిట్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా వాహనం వెంట పెట్టుకోవాలని పలువురు ఆటో రిక్షా నడుపు వాహనదారులకు తెలిపారు. లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉంటేనే బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. పరిమితికి మించి ప్రయాణికుల ను తీసుకెళ్లొద్దని తెలియపరిచారు. ఇతర రాష్ట్రాల నుంచి స్వంతానికి వినియోగించు వాహనాలు కొనుగోలు చేస్తే తప్పనిసరిగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు టాక్స్ చెల్లించి మీ వాహనాలను రోడ్డుపై నడపాలని లేనిపక్షంలో సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ నాటి తనిఖీలో ఒక కారును ఆపి తెలంగాణ టాక్స్ కట్టకుండా తిరుగు పర్సనల్ కారుకు 50 వేల వరకు టాక్స్ వసూలు చేస్తున్నట్టు తెలిపారు. ఇట్టి తనిఖీలు జిల్లా ఇంచార్జ్ రవాణా శాఖ అధికారి వంశీధర్ కానిస్టేబుల్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## కవ్వంపల్లికి పొలాడి పరామర్శ



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్ట్ 21 :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణను ప్రజా సంఘాల జాతీయ నాయకుడు పోలాడి రామారావు గురువారం కరీంనగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే సోదరుడు రాజేశం అనారోగ్యం తో బుధవారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు రామారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతిని చిత్ర పటానికి పూలమాలలు వేసి పోలాడి నివాళులర్పించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సమస్యలు తలెత్తకుండా చూడాలి

**-గృహ నిర్మాణ సంస్థ జిల్లా డిఈఈ ప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (21) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సమస్యలు తలెత్తకుండా చూడాలని ఇందిరమ్మ ఇళ్ల జిల్లా గృహ నిర్మాణ సంస్థ డిఈఈ ప్రసాద్ అన్నారు. గురువారం ఇబ్రహింపట్నం మండల కేంద్రలోని మండలపరిషత్ కార్యలయం లో ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలీం తో కలిసి గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమీక్షా నిర్వహించారు. ఈసందర్భంగా డిఈ ప్రసాద్ మాట్లాడుతు ఇందిరమ్మ ఇళ్లు కి సంబంధించిన సాంకేతిక సమస్యలు లేకుండా చూడాలని, ఏమైనా సాంకేతిక సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో ఇంద్రమైందా పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బంజారుల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

**-సంస్కృతిని కాపాడుతూ ప్రకృతిని ఆరాధించే మొలకల పండుగ**
**-ప్రతి ఏడాది శ్రావణమాసంలో ఉత్సవాల నిర్వహణ**
**-చిన్న పెద్ద తేడా లేకుండా కలిసి జరుపుకునే తీజ్**
**బామ్లా నాయక్ మాజీ సర్పంచ్ రాజు నాయక్**







**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 21 :** పాలకుర్తి మండలంలోని బామ్లా నాయక్ తండాలో గిరిజనులు తీజ్ పండుగను ఆ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గోధుమలను తొమ్మిది రోజులు బుట్టలో నానబెట్టి, బుట్ట వద్ద ప్రతి రోజు సాయంత్రం సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి సంతోషంగా నృత్యాలు చేశారు. తొమ్మిదో రోజు పూర్తయ్యే నాటికి మొలకల్లో కొన్నింటిని గిరిజన పెద్దల తలపాగాల్లో వేసి మిగిలినవాటిని సమీపంలోని చెరువులో వదిలారు. అనంతరం బుట్టలను తెచ్చిన యువతుల కాళ్లను వాళ్ల సోదరులు కడిగి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ.....సంస్కృతిని కాపాడుతూ ప్రకృతిని ఆరాధించే మొలకల పండుగ జరుపుకోవడం శుభ పరిణామం అని అన్నారు. అడవి దేవతలకు తొమ్మిదిరోజులు నిష్టతో పూజలు చేయడం తమ ఆనవాయితీ అని తెలిపారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో ఉత్సవాల నిర్వహణ ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా కలిసి జరుపుకునే తీజ్ పండుగ ఎనలేని ఆనందాన్ని కలిగిస్తున్నదని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తండా మహిళలు, చిన్నారులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బసంత్ నగర్ ఎస్సై పాల్గొనగా ఆయనను రాజు నాయక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ఆయనకు తలపాక చుట్టారు. ఈ కార్యక్రమంలో భగవత్ మోతిలాల్, బానోతు జయపాల్, ఇస్లావత్ సామ్యూల్, ఇస్లావత్ రాజు నాయక్, భూక్య జమున, ఇస్లావత్ తిరుపతి, మూడు సమ్మక్క, మరియు గ్రామస్తులు మాజీ సర్పంచ్ ఇస్లావత్ లాల్ సింగ్, భదవత్ సారయ్య, బాదావత్ సమ్మయ్య, బాదావత్ మోతిలాల్, మూడు రమేష్, మూడు మాటి, భూక్య దల్ సింగ్, గ్రామస్తులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-నకిలీ బ్యాంకు ఖాతాలు, బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసం**
**-సైబర్ క్రైమ్,జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో స్పెషల్ ఆపరేషన్**
**-ముగ్గురు సైబర్ క్రిమినల్స్ అరెస్టు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 21 :** నకిలీ బ్యాంకు ఖాతాలు, బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు సైబర్ క్రిమినల్స్ ను సైబర్ క్రైమ్, జిల్లా పోలీసులు స్పెషల్ ఆపరేషన్ చేపట్టి అరెస్టు చేశారు. జిల్లాలోని కోరుట్లకు చెందిన బాధితుడు బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో సైబర్ క్రైమ్ మోసానికి గురై అతని ఖాతా నుండి రూ.53లక్షలు పోగొట్టుకున్నాడు. జగిత్యాలకు చెందిన మరో బాధితుడు తన ఖాతా నుండి రూ.21 లక్షలు పోగొట్టుకోవడంతో ఇద్దరు బాధితులు తాము మోసపోయామని గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు.తెలంగాణ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ శికా గోయల్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డిఎస్పీ వెంకటరమణ నేతృత్వంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, బుగ్గారం ఎస్ఐ సతీష్, సైబర్ క్రైమ్ ఎస్ఐలు కృష్ణ,దినేష్ కుమార్ స్పెషల్ టీంగా ఏర్పడి లోతైన విచారణ జరిపి స్టాక్ మార్కెట్ బిజినెస్ అండ్ ఇన్విస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసానికి పాల్పడిన నిందితుల ఖాతాలను గుర్తించారు. వారు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో ఉన్నట్లు గుర్తించి వారిని అక్కడికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన నిందితుల్లో నాగేంద్రప్రసాద్ పై ఎన్సీఆర్పి పోర్టల్లో 71 కేసులు నమోదయ్యాయని, మరో ఇద్దరు నిందితులైన యోగేష్ కదం, సునీల్ లపై ఎన్సీఆర్పి పోర్టల్లో 22 కేసులు నమోదయ్యాయి. నిందితులు సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తమ సహచరుడు అన్వర్ సూచనలతో కలకత్తా గ్యాంగ్ సభ్యులతో కలిసి బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసాలకు పాల్పడ్డారు. నిందితుల వద్ద నుండి మొబైల్ ఫోన్లు, బ్యాంకు ఖాతా బుక్కులు, చెక్ బుక్కులను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## చేనేత, చేతివృత్తులపై జిఎస్టిని ఉపసంహరించుకోవాలి

**-ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డిలకు ఎమ్మెల్సీ రమణ లేఖ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 21 :** చేనేత, చేతివృత్తులపై జిఎస్టిని ఉపసంహరించుకోవాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ గురువారం ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డిలకు లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం చేనేత, చేతివృత్తుల రంగాలపై విధించిన జిఎస్టితో లక్షలాది మంది చేనేత, చేతివృత్తుల కళాకారులు తీవ్రంగా నష్టపోతున్నారని, కేంద్ర ప్రభుత్వం ఈ రంగాలపై విధించిన జిఎస్టిని ఉపసంహరించుకునే వరకు రాష్ట్ర ప్రభుత్వమే జిఎస్టిని భరించాలని, త్వరలో జరగనున్న జిఎస్టి కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున హజరయ్యే ప్రతినిధులు చేనేతపై ఉన్న జిఎస్టిని తొలగించేలా వాదించాలని, కేంద్ర ప్రభుత్వం స్పందించి చేనేత, చేతివృత్తుల రంగాలపై విధించిన జిఎస్టీని తక్షణమే ఉపసంహరించుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

## గర్భిణీలు ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 21 :** గర్భిణీలు బాల్ంతలు శిశువులు ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని మంథని ఐసిడిఎస్ సిడిపిఓ ఉప్పులేటి పుష్పలత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష డి డబ్ల్యూ ఓ వేణుగోపాల్ ఆదేశాల మేరకు గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు ప్రత్యేక ఆధార్ సెంటర్ క్యాంపును గురువారం ప్రారంభించడం జరిగింది.మూడు రోజులపాటు ఈ క్యాంపును శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ పుష్పలత తెలిపారు. ఇందులో ఫేస్ రీ గ్నైజేషన్ ఆధార్ కార్డు అప్డేట్ లేనివారు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గర్భిణీలు మహిళలు బాలంచలు, చిన్నారి లను ఈ ఆధార్ సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మల్యాల భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## దేహదానానికి ముందుకొచ్చిన అధ్యాపకులు, సామాజిక కార్యకర్త



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 21 :** సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కనక శ్రీ విజయ రఘునందన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అధ్యాపకులు వారి మరణానంతరం దేహదానం (బాడీ డొనేషన్) చేస్తామనీ అంగీకార పత్రాలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి జాటోత్ గారికి అందించారు.అనంతరం రాజేశ్వరి గారు దేహదానం దాతలకు సర్టిఫికెట్లు అందించారు.ఈసందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి గారు మాట్లాడుతూ దేహదానం (బాడీ డొనేషన్) చేయడం అనేది ఒక పవిత్రమైన కార్యమన్నారు. చనిపోయిన తర్వాత కాల్చడమో,పూడ్చడమో చేస్తారనీ అయితే మెడికల్ కళాశాలకు దేహదానం చేయడం ద్వారా వైద్య విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడానికి,పరిశోధనకు,జ్ఞానాభివృద్ధికి, ఉపయోగపడుతుందనీ అంగీకార పత్రాలు అందించిన దాతలను అభినందించారు. కనకశ్రీ విజయరఘునందన్ గారి కుటుంబం స్ఫూర్తితో వీరందరూ దేహదాన పత్రాలు అందించడం అభినందనీయం అన్నారు. అంగీకార పత్రాలు అందించిన వారిలో ప్రిన్సిపాల్ కనుక శ్రీ విజయ రఘునందన్, వాసరవేణి పర్శరాములు, చెన్నోజ్వల శశిధర్, గుమ్మడి మురళి, గుమ్మడి స్వప్న, సామాజిక కార్యకర్త దుంపెన రమేష్ లు ఉన్నారు. మెడికల్ కళాశాలకు బాడి డొనేషన్ చేసిన మొదటి ఆరుగురు ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు కావడం విశేషం.ఇందులో ప్రిన్సిపాల్ జాటోతు రాజేశ్వరి ,అనాటమీ డిపార్ట్మెంట్ హెడ్ అన్వరున్నీస, డాక్టర్ అర్పిత, డాక్టర్ దివ్య, తదితరులున్నారు.

## ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి కుటుంబానికి ప్రణవ్ పరామర్శ



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్,ఆగస్టు 21 :** మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ కరీంనగర్ లో గురువారం పరామర్శించారు. కవ్వంపల్లి రాజేశం మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కవ్వంపల్లి రాజేశం చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రణవ్ వెంట చందమల్ల నరేష్, చందమల్ల బాబు, దుబాసీ బాబు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఫిషరీష్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 21 :** హైదరాబాద్ ఫిషరీష్ కమిషనర్ కార్యాలయంలో తెలంగాణ ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను గురువారం మెట్ పల్లి గంగపుత్ర సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కు నాయకులు పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి సహకార సంఘం అధ్యక్షులు పర్రె శంకర్, సెక్రెటరీ ఆర్మూర్ గంగన్న, డైరెక్టర్లు పారిపెల్లి కిషన్, ఆర్మూర్ రంజిత్, గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రులు శాంతియుతంగా జరుపుకోవాలి

**-గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**
**-అన్ని మతాల పెద్దలతో శాంతి కమిటీ సమావేశం**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 21 :** రానున్న గణేష్ నవరాత్రు లు శాంతియుతంగా జరుపుకోవాలని గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి కోరారు.గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో గురువారం రోజున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ, ముస్లిం మత పెద్దలు, వివిధ మండప నిర్వాహకులు అభ్యర్థనలను,సందేహాలు,తెలియ జేశారు .ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ముందుగా వినాయక విగ్రహాల ప్రతిష్టపనకు ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి అని తెలిపారు.మండపల వద్ద నాణ్యమైన ఎలక్ట్రికల్ వైర్స్‌ను వాడాలని సూచిం చారు.అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పక్కాగా అమలు చేయాలి. మండపల వద్ద సరైన పార్కింగ్ సదుపాయని ఏర్పాటు చేసుకోవాలి అన్నారు.ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వినాయక మండపల ఏర్పాటు చేయకూడదు అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో మండపల నుండి బయటికి వెళ్లే మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలి అని పేర్కొన్నారు.అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్,డిజేల వినియోగం పూర్తిగా నిషేధించాలి.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.వాలం టీర్లను నియమించి,వారిని పోలీసులతో సమన్వయం కలిగి ఉండేలా చూడాలి ప్రతి ఒక్కరు చూడాలని అన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం క్రమ బద్ధంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శ కాలు పాటించాలి.భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలీసులూ, నిర్వాహకులూ పరస్పర సహకారంతో కలిసి పని చేయాలి అని కోరారు.ఉత్సవాల సమయంలో ఎటు వంటి మత సంబంధ విభేదాలు రాకుండా సోదరా భావంతో అన్ని పండగలు జరుపుకోవాలని,ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ వారికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమం ఎస్ఐ రమేష్, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేక్షకుల హృదయాల్లో మెగాస్టార్ చిరంజీవిది చెరగని ముద్ర

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 21 :** సుదీర్ఘ కాలం పాటు వెండితెరపై విలక్షణమైన నటనతో ప్రేక్ష కుల హృదయాల్లో మెగాస్టార్ చిరంజీవి చెరగని ముద్ర వేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మెగాస్టార్ చిరంజీవి మరిన్ని మంచి సినిమాలు తీస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు.మెగాస్టార్ కు మరింత మంచి పేరు వస్తుందని తెలిపారు.మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హైదరాబాదులో జరిగే వేడుకలకు కరీంనగర్ జిల్లా నుంచి చిరంజీవి యువత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేశ్ ఆధ్వర్యం లో 400 మంది మెగా అభిమానులు తరలి వెళ్లారు. హైదరాబాద్ తరలి వెళ్లే వాహనాల ర్యాలీని కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండలంలో దేవక్కపల్లిలో వెలిచాల రాజేందర్ రావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ తనకు చిరంజీవి అంటే ప్రత్యేక అభిమానం అని పేర్కొన్నారు. ఆయనతో ప్రత్యేక ఆత్మీయత అనుబంధం ఉందన్నారు. మా కుటుంబానికి అత్యంత ఆప్తుడు అని, గతంలో తమ ఇంట్లో కరీంనగర్లో ఐదు రోజులపాటు ఉన్నారని గుర్తు చేశారు.చిరంజీవితో అనుబంధం ఉండడం అదృష్టం అన్నారు.చిరంజీవి




విలక్షణమైన నటనతో ప్రజల హృదయా ల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నా రని తెలిపారు.చిరంజీవిని స్ఫూర్తి గా తీసుకొని మెగా అభిమానులు .. చిరంజీవి యువత ప్రతినిధులు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. యువత చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ ఆధ్వర్యంలో వందలాది మంది చిరంజీవి పుట్టినరోజు వేడుకలకు తరలివెళ్లడం అభినందనీయ మన్నారు.ఈ సందర్భంగా వేల్పుల వెంకటేష్‌ను రాజేందర్ అభినందిం చారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి రాష్ట్ర యువత అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్, ఆకుల నరసన్న, ఆకుల ఉదయ్ బట్టు వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మంటపాలకు ఉచిత విద్యుత్ అందించండి

**-విద్యుత్ లైన్, నియంత్రికలు, స్తంభాల వల్ల ప్రమాదాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి**
**-విద్యుత్ ఎస్ .ఈ కి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వినతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 21 :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల కోసం కరీంనగర్‌లో ఏర్పాటు చేసే వినాయక మంటపాలకుఉచితంగా విద్యుత్ అందించాలని, ప్రమాదకరం గా ఉన్న విద్యుత్ లైన్‌లు,నియంత్రికలు ,స్తంభాల వల్ల ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ విద్యుత్ అధి కారులకు విజ్ఞప్తి చేశారు.గురువారం రోజున గంగాడి కృష్ణారెడ్డి,బిజెపి నాయ కులు కార్యకర్తలతో కలిసి కరీంనగర్ విద్యుత్ శాఖ ఎస్ఈ కి వినతి పత్రం సమర్పించారు.అత్యంత వైభవంగా, కన్నుల పండుగ నిర్వహించుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈనెల 27 వినా యక చవితి పర్వదినంతో మొదలవు తాయని తెలిపారు.వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా వినాయక మంట పాలు సిద్ధమవుతున్నాయనీ తెలిపారు.ముఖ్యంగా వినాయక మంటపాలకు అవసరమైన విద్యుత్‌ను ప్రభుత్వపరంగా ఉచితంగా అందజేయ డానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.హిందూ ప్రజల ప్రథమ ఆరాధ్య దైవమైన శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి వేడుకల ఉత్సవాలు కన్నుల పండుగగా ప్రతి ఏటా జరుగు తాయని,అందుకే తొమ్మిది రోజులకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా అందించాలని ఆయన కోరారు.అలాగే వినాయకులు తరలివెళ్లే రహదారులు, మంటపాల వద్ద విద్యుత్‌లైన్‌ల ఏలాంటి ప్రమాదాలు తలెత్త కుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.లూజ్ లైన్లను, ఇబ్బంది కరంగా ఉన్న విద్యుత్ స్తంభాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బాస సత్యనారాయణ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు మాడ వెంకట్ రెడ్డి,బత్తుల లక్ష్మీనారా యణ,జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసు దేవరెడ్డి మాజి కార్పొరేటర్లు బండ రమణ రెడ్డి,కసార్ల ఆనంద్,రాపర్తి ప్రసాద్,దండు కొమురయ్య,కోలగని శ్రీనివాస్,గుజ్జ శ్రీనివాస్,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఆకుల మల్లికార్జున్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 21 :** వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రణం వార్త దినపత్రిక ఎడిటర్ ఆకుల మల్లికార్జున్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు రానా ప్రతాప్ రజ్జు భయ్యా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు తాడూరి కరుణాకర్ కు ప్రమోద్ కుమార్ లకు,తోటి పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ ల సమస్యలపై గళమెత్తుతానని గ్రామీణ మండల స్థాయి పాత్రికేయుల ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చడంలో ముందు నిలుస్తనని ఆయన అన్నారు.

# ఏరియాస్థాయి నిర్మాణాత్మక సమావేశం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 21 :** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియూసి) ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని సబ్ స్టేషన్ నుండి అడ్రియాల పోచమ్మ ఆలయం వరకు ఓవర్డ్ లైన్ పక్క నుండి రోడ్డు వేయడం, త్రీ సీమ్ పంచ్ ఎంట్రీ వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయడం, మొక్కలను నాటడం, ఓసిపి-1 సి. హెచ్.పి క్యాంటీన్ భవనం మరమ్మతులు చేయడం, అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల కోసం విశ్రాంతి గదిని నిర్మించడం, సెంటినరీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు సీలింగ్, ఏ.సి లను మరమ్మతులు చేయడం, డైనింగ్ హాల్ లో సీలింగ్ చేయడం, చెట్ల పొదలను తొలగించి పూల మొక్కలు నాటడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ప్రవేశ ద్వారం వద్ద నీరు ఆగకుండా చేయడం, యోగా కేంద్రం చుట్టూ ఉన్న చెట్ల పొదలను తొలగించడం, ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడం, సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ లో మహిళా ఉద్యోగులకు మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం, ఫిజియోథెరపీ పరికరాలను అమర్చడం, డిస్పెన్సరీ పైకప్పు మధ్యలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో రేకులు వేయడం, కోల్ కారిడార్ రోడ్డును ఓసిపి-1 సైలో బంకర్ వరకు విస్తరించడం, సెంటినరీ కాలనీ తెలంగాణ సెంటర్ వద్ద సులబ్ కాంప్లెక్స్ నిర్మించడం, హౌస్ బిల్డింగ్ లోన్ రియంబర్స్మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు త్వరగా ఇవ్వాలని, సెంటినరీ కాలనీ జోన్-1, కృష్ణానగర్ కాలనీ మధ్య గల ఖాళీ స్థలంలో పార్కును ఏర్పాటు చేయడం, లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.తిరుపతి రావు, పరిపూర్ణ చారి, ఏరియా ఇంజనీర్లు వై.వి. శేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి. హెచ్.వెంకట రమణ, కె.జనార్ధన్, ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, ఉదయ్ భాస్కర్, కళ్యాణ్ చక్రవర్తి, నాగేశ్వర రావు, పాపయ్య, షబ్బీరుద్దీన్, మేఘన, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

